క్లుప్తంగా

ఈవీఎం పనితీరుపై అవగాహన

పెళ్లకూరు: ఈవీఎం యంత్రాల పనితీరును మంగళవారం పెళ్లకూరులో తహసీల్దార్ రామయ్య అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండిన వారందరూ ఓటుహక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్లందరూ ఈవీఎంల పనితీరుపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్ఐ సంతోషిబాయ్ ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో సురక్షితం

రాపూరు: ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవం సురక్షితమని వేపినాపి పీహెచ్‌సీ వైద్యుడు సూర్యధర్మేంద్ర అన్నారు. రాపూరు మండలం వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించామన్నారు

పేదల వైద్యానికి పెద్ద పీట

రాపూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి పెద్దపీట వేసి, పేదలకు వైద్యసేవలను ఉచితంగా అందుబాటులోకి తెచ్చారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పీ దయాకర్‌రెడ్డి అన్నారు. గోనుపల్లిలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఎన్ రవీంద్రారెడ్డి, నేతలు శివకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, వైద్యులు రాజకుమారి, గురవయ్య పాల్గొన్నారు.

కొత్తపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

దొరవారిసత్రం: కొత్తపల్లె గ్రామంలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి రోగులు శిబిరానికి విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుని మందులు తీసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి కుప్పుస్వామి పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సూళ్లూరుపే రూరల్: మామిడితోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూళ్లూరుపేట ఉద్యానవన శాఖాధికారి యామిని సూచించారు. మంగళవారం ఆమె మంగళంపాడు పంచాయతీలో మామిడి తోటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రాత్రి, పగలు ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 డిగ్రీల కంటే తక్కువగా ఉన్నపుడు మామిడితోటల్లో పూత వచ్చే అవకాశం ఉందన్నారు.

ఉద్యాన పంటలకు ఉపయోగం

గూడూరురూరల్: ఉద్యానవన పంటలకు హైడ్రోజల్ వినియోగంతో చాలా ఉపయోగం ఉందని నెల్లూరు ఆత్మ పీడీ సత్యవాణి తెలిపారు. మండలంలోని పాలిచెర్ల రైతు భరోసా కేంద్రం పరిధిలో మంగళవారం ఆత్మ సౌజన్యంతో హైడ్రోజెల్ వినియోగంపై ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. సత్యవాణి మాట్లాడుతూ ఉద్యాన పంటలకు హైడ్రోజెల్ వినియోగం చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వర్మికంపోస్టు, ట్రైకోడెర్మావిటా, హైడ్రోజెల్‌ను రైతులకు ఉచితంగా సరఫరా చేశారు. ఆత్మ డీపీడీ శివన్నారాయణ, ఉద్యాన వన అధికారి కార్తీక్, వీఏఏ కె.శివ పాల్గొన్నారు.

ప్రజాసంకల్పయాత్ర అపూర్వ ఘట్టం



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

నాయుడుపేటటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గతంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర దేశ చరిత్రలో ఓ అపూర్వఘట్టమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం రెడ్డి అన్నారు. ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా మంగళవారం నాయుడుపేటలోని అంబేడ్కర్, వైఎస్సార్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జె వెంకటకృష్ణారెడ్డి, నాయకులు కే జయరామయ్య, బీ మల్లికార్జునరెడ్డి, కే చెంచయ్య, సీహెచ్ కుమార్, చంద్రారెడ్డి, డీ రవి పాల్గొన్నారు.

మెళకువలతో అధిక దిగుబడి

దక్కిలి: పంటల సాగులో రైతులు మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సంచాలకురాలు లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికల్లులో రైతులు సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వెలికల్లులో 75 మంది రైతులకు 75 ఎకరాలకు 75 బస్తాలు ఎన్ఎల్ఆర్ 34449 రకం వంగడం విత్తనాలు నెల్లూరు వరి పరిశోధన స్థానం నుంచి అందజేశామన్నారు. ప్రస్తుతం ఆ వంగడం నాట్లు వేసి 15 రోజులు పూర్తి అయ్యిందన్నారు. ఏఈడీ నాగార్జునసాగర్, ఏఓలు శ్రీనివాసులు, వేణుగోపాల్, విజయభారతి పాల్గొన్నారు.

కండలేరులో 12.866 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 12.866 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు 5, లోలెవల్ కాలువకు 160 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు



కోట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, నాయకులు

కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. కోటలో రూ.2కోట్లతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం అదనపు భవనాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావుపూలే కలలుగన్న సామాజిక సాధికారతను జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. రాష్ట్ర సంపదను పేదవాడికి పంచిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలిచి, మరోసారి ఆయన్ని ఆశీర్వదించాలన్నారు. కోటలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు నూతన భవనాలను నిర్మించామన్నారు. ఆరుగురు నిపుణులైన వైద్యులు వైద్యం అందించడంతోపాటు అన్ని రకాల ఆపరేషన్లు ఇక్కడ నిర్వహించే వెసులుబాటు కల్పించామన్నారు. అనంతరం డాక్టర్లు, వైద్యసిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీ సంపత్‌కుమార్ రెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ ఎన్ రమణయ్య, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, నేదురుమల్లి హరీష్‌చంద్రారెడ్డి, ప్రసాద్‌గౌడ్, గురుస్వామి, సాయి ప్రసాద్‌రెడ్డి, ప్రసాద్, వైద్యాధికారి రూప తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పంతో అన్ని వర్గాలకు లబ్ధి

గూడూరురూరల్ : ప్రజా సంకల్ప పాద యాత్రతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. ప్రజాసంకల్ప పాద యాత్ర ముగిసి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని బనిగీ సాహెబ్‌పేటలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి కేక్‌ను కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఈనెల 19న విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, కృష్ణయ్య, అజీజ్‌ఖాన్, మురళి, అల్తాఫ్, నరసయ్య, శ్రీనివాసులు, అశోక్, భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు సీఎం జగన్ కృషి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. విజయవాడలో సర్వాజ్ మైదానంలో ఈ నెల 19 తేదీన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే నాయుడుపేటలో మంగళవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరూ గర్వించేలా సుమారు రూ.400 కోట్లకు పైగా నిధులు వెచ్చించి, విజయవాడ నడిబొడ్డున అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తున్నారని చెప్పారు. గతంలో చంద్రబాబు ఎస్సీలుగా పుట్టాలని ఎవరు అనుకుంటారని హేళన చేశారన్నారు. అయితే సీఎం జగనన్న అన్ని వర్గాల వారిని అక్కున చేర్చుకుంటూ సామాజిక న్యాయం పాటిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కే దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయకులు బీ మల్లికార్జునరెడ్డి, కే జయరామయ్య, జీ సిద్దయ్య, ఎన్ ప్రవీణ్ కుమార్, వెంకట కృష్ణా రెడ్డి, సీహెచ్ కుమార్, చంద్రారెడ్డి, డీ రవి, పీ హరి బాబు, సీహెచ్ చెంగయ్య, పీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

12న మల్లాంలో జాబ్ మేళా

తిరుపతి అర్బన్: చిట్టమూరు మండలంలోని మల్లాం సచివాలయంలో ఈ నెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా అధికారి ఆర్.లోకనాథం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మేళా ప్రారంభిస్తామన్నారు. ఐదో తరగతి ఆపై చదువుకున్న వారు అర్హులుగా పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణత సాధించిన వారికి వారి విద్యార్హత ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. బయోడేటాతోపాటు సర్టిఫికెట్లు ఆధార్ జెరాక్స్‌లను తీసుకురావాలని కోరారు. అదనపు సమాచారం కోసం 81435 76866, 89199 25219 నంబర్లను సంప్రదించాలన్నారు.

కోడిపందేల స్థావరాలపై దాడులు

సూళ్లూరుపేట: మండలంలోని మతకామూడి శివారులో ఉన్న మామిడితోటలో కోడిపందేల స్థావరాలపై ఎస్ఐ బ్రహ్మనాయుడు తన సిబ్బందితో కలసి మంగళవారం దాడులు చేశారు. ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసి, రెండు కోళ్లు, రెండు మోటార్‌సైకిళ్లు, రూ.13,500 నగదు స్వాధీనం చేసుకున్నారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



కలువాయి: నివాళులర్పిస్తున్న అధికారులు



చిల్లకూరు: నివాళులర్పిస్తున్న సచివాలయ సిబ్బంది



సూళ్లూరుపేటరూరల్: నివాళులర్పిస్తున్న అధికారులు

కలువాయి: అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని ఈఓపీఆర్డీ నారాయణ కొనియాడారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో ఈ నెల19వ తేదీన బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో మంగళవారం కలువాయిలో జన్ భాగీదారి జన్ భాగీదారి కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ గోవర్ధన్, ఏఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను గుర్తుంచుకునేలా కార్యక్రమాలు

చిల్లకూరు: అంబేడ్కర్‌ను ప్రతి ఒక్కరు గుర్తుంచుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలను చేపడుతుందని సచివాలయ సిబ్బంది తెలిపారు. మండల కేంద్రమైన చిల్లకూరులోని రెండు సచివాలయాల్లో మంగళవారం అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికుల నుంచి సంతకాలు సేకరణ చేపట్టారు.

కేసీఎస్ గుంటలో..

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కేసీఎస్ గుంట పంచాయతీ సచివాలయం వద్ద సర్పంచ్ దేవసేనమ్మ అధ్యక్షతన జన్‌భాగీదారి కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంతకాల సేకరణ చేశారు. సర్పంచ్‌లు దేవసేనమ్మ, బీ చెంగయ్య, ఎన్ ప్రసాద్ ఈ సందర్భంగా డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సద్వినియోగం చేసుకోవాలి

చిల్లకూరు: కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల అధికారులు పిలుపునిచ్చారు. మండలంలోని పారిచెర్లవారిపాళెం, తిప్పగుంటపాళెం గ్రామాలలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వైసుకన్య, నాయకులు సనత్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమణయ్య పాల్గొన్నారు.

కురుగొండ, మానమాలలో..

ఓజిలి: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని కురుగొండ, మానమాల గ్రామాల్లో మంగళవారం వికసిత భారత్ సంకల్పయాత్ర గ్రామసభలు నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షురాలు శోభారాణి, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఏఓ విజయలక్ష్మి, గ్యాస్ నిర్వాహకులు సుబ్బరావుయాదవ్ పాల్గొన్నారు.

సొసైటీల బలోపేతానికే రాయితీపై చేప పిల్లలు

ఓజిలి: మత్స్యకార సొసైటీల బలోపేతానికే ప్రధాన మంత్రి మత్స్యయోజన పథకం కింద రాయితీపై చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు మత్స్యశాఖ ఏడీ రాజేష్ తెలిపారు. మంగళవారం ఓజిలి చెరువులో రాయితీ చేప పిల్లలను వదిలారు. మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు, సర్పంచ్ గోవిందయ్య, ఎంపీటీసీ సభ్యుడు నవీన్. మత్స్యశాఖ సిబ్బంది పుష్పరాజ్, వెంకటరమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

చిట్టమూరు: మత్స్యకార సొసైటీ సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలని జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య ఆకాంక్షించారు. చిట్టమూరు, మల్లాం గ్రామాల్లోని చెరువుల్లో రెండు లక్షల చేప పిల్లలను వదిలారు. సర్పంచ్ కోటయ్య, మల్లాం సొసైటీ చైర్మన్ పోలయ్య, సర్పంచ్ పోలయ్య, మత్స్యశాఖ ఏడీ రాజేష్, మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు



సైదాపురంలో మైదానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సైదాపురం: ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల్లో భాగంగా బుధవారం నుంచి మండల స్థాయి ఆటల పోటీలు సైదాపురంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సైదాపురంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ఎంఈఓ, పీఈటీలు, సచివాలయం సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఎంఈఓ దయాకర్, పీఈటీలు, పీడీ కోటేశ్వరరావు, ఏఈలు పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

దొరవారిసత్రం: కల్లూరులోని క్రీడా మైదానంలో బుధవారం నుంచి ఐదు రోజుల పాటు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు జరుగుతాయని ఎంపీడీఓ రఘురామయ్య తెలిపారు. మంగళవారం మైదానాన్ని సందర్శించి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

చెంబేడులో..

పెళ్లకూరు: మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను బుధవారం చెంబేడు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో తదితర క్రీడలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మండల స్థాయి పోటీలకు సర్వం సిద్ధం

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలకు మైదానాలు సర్వసిద్ధం చేశారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ ఖోఖో పోటీలు మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు కోటపోలూరు జెడ్పీ హైస్కూలు పీఈటీ భాస్కర్ తెలిపారు.